# పక్రృతిని కాపాడుకోవాలి..

కడప కార్పొరేషన్ మార్చి 20 ప్రభాతవార్త:
సమస్త జీవకోటి మనుగడితోపాటు సుఖ సంతోషాలతో జీవనం కొనసాగించడానికి ప్రకృతి పరిరక్షణ ముఖ్యం.. ప్రకృతి వినాశనం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని కడప నగరపాలక సంస్థ ప్రజా వైద్య అధికారి డాక్టర్ సౌదాగిరి రమేష్ అన్నారు. దేవుని కడపలో ఐ టి సి వావ్ ఇండియా ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రమేష్ పాల్గొని మాట్లాడారు. స్థానికులకు ప్లాస్టిక్ పై అవగాహన కార్యక్రమం చేశామన్నారు.




వైఎస్ఆర్ కడప వార్త
తెలుగు జాతీయ దినపత్రిక
శనివారం 21 మార్చి 2026


### కేఎంసి ప్రత్యేక అధికారిగా
# కలెక్టర్ బాధ్యతల స్వీకరణ

కడప కార్పొరేషన్ మార్చి 20 ప్రభాతవార్త:



కడప నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి శుక్రవారం సాయంత్రం బాధ్యతలను స్వీకరించారు. అన్ని మున్సిపాలిటీల పాలక మండలి గడువు ముగియడంతో ఆయా మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. ఆ మేరకు కడప నగర పాలక సంస్థలోని ఛాంబర్‌లో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీధర్ చెరుకూరికి నగర పాలక సంస్థ కమిషనర్ రాకేష్ చంద్రం, పలువురు మున్సిపల్ ఆధికారులు పూల మొక్కల కుండీలను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ పరిధిలో నిర్వహణలో ఉన్న వివిధ పనుల గురించి నగర కమీషనర్.. కెఎంసి ప్రత్యేకాధికారి శ్రీధర్ చెరుకూరికి వివరించారు.

# నేడు ఈద్‌ఉల్‌ఫితర్ పర్వదినం

- సమతా మమతల కలయిక రంజాన్
- జిల్లావ్యాప్తంగా మసీదుల ముస్తాబు
- ఈద్గాల వద్ద ప్రత్యేక ఏర్పాటు
- రంజాన్ స్ఫూర్తిని చాటేందుకు సన్నద్ధత





వేంపల్లి మార్చి20 ప్రభాతవార్త
సమతా మమతల కలయిక దానధర్మాలకు ప్రతీకగా నిలిచే పర్వదినం రంజాన్ ఈ పర్వదినాన్ని ఈడి అంటే ముందుగా ఫి త్ అంటే దానధర్మాలు చేయడం ఇదే ఈద్‌ఉల్‌ఫితర్ ఈ స్ఫూర్తిని కొనసాగిస్తుంది పేదలకు నట్టిని సంఘాలు వస్తుంది ప్రత్యేకంగా వ్యక్తిగతంగా ఏర్పాటు చేసుకుంటున్నారు ముస్లిం ఈ మాసంలోనే దివి నుంచి భూమిపైకి అవతరించింది విశ్వాసం అందుకే రంజాన్ మాసం ముస్లింలు అత్యంత పవిత్రంగా భావిస్తారు.

**ఇస్లాం ప్రబోధిస్తున్న ఐదు సూత్రాలు:** కళ్మా దేవుడు ఒక్కడే అనే విశ్వసించడం నమాజ్ రోజుకు ఐదుసార్లు దేవుని ప్రార్థించడం రోజా రంజాన్ మాసంలో 30 రోజులపాటు ఉపవాస దీక్షలు చేపట్టడం మాసంలో విధిగా చేయవలసిన దానధర్మాలు ఆర్థిక సోమధ కలిగిన వారు జీవిత కాలంలో ఒక్కసారి అయినా పవిత్ర పుణ్యక్షేత్రాల మక్కా మదినాలను దర్శించడం ఈ ఐదు సూత్రాల్లో నాలుగు ఐదు సూత్రాలైన రోజు జత్తులను ఈ మాసంలోనే ఆచరించాల్సి ఉంది అందుకే రంజాన్ మాసానికి ముస్లిమలో అత్యంత ప్రాధాన్యత ఉంది 30 రోజులపాటు కఠిన ఉపవాస దీక్షలు:ఇస్లాం కాల మాసంలోని ఎనిమిదో నెల షాబాన్ మే 16వ తేదీ నెలవంక దర్శనంతో పరుమటి రోజు నుంచి రంజాన్ మాసన్న 30 రోజుల ఉపవాస దీక్షలను మొదలుపెడతారు తెల్లవారుజామున 4 గంటలకు అల్పాహారాన్ని తీసుకుంటారు దీన్ని సహారా అంటారు అప్పటినుంచి రాత్రి 7 గంటల వరకు ఎలాంటి ఆహార పాణి అని తీసుకోరు నిష్టతో ఉపవాస దీక్షలు పాటిస్తారు రాత్రి 7 గంటలకు ఖర్జూరంతో ఉపవాస దీక్షను విరమిస్తారు దీన్నే ఇఫ్తార్ అంటారు ఇలా 30 రోజులపాటు ఉపవాస దీక్షలు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు 30వ రోజున శవ్వాలు నెలవంకను దర్శించుకుని మరుసటి రోజు ఈద్‌ఉల్‌ఫితర్ని జరుపుకుంటారు.

**పేదల పండుగ రంజాన్:** రంజాన్ ను పేదల పండుగ అంటారు ఈ మాసంలో ప్రతి ముస్లిం తన ఆర్థిక స్తోమతను బట్టి పేదలకు దానధర్మాలు వేయాల్సి ఉంటుంది దీనికి ఓ లెక్క ఉంది ఎవరి దగ్గర అయితే సెవెన్ పాయింట్ ఫైవ్ తులాల బంగారం లేదా 52.5 తులాల వెండి లేదా దానికి సరిపడా నగదు ఉంటుందో వారందరూ విధిగా పేదలకు దానధర్మాలు చేసి ది ఉంటుంది అది ఒక నిబంధన దీనిని జకాత్ అంటారు. ఆర్థిక స్తోమత గల ప్రతి ఒక్కరూ త మ స్థిరాచరాస్తుల విభజనను లెక్కించాలి అందులో నుంచి 2.5!! పేదలకు జకాత్ రూపంలో దానం చేయాలి ఇది తప్పనిసరి. దీంతో పాటు ప్రతి ఒక్కరూ రెండు లీలలో 50 గ్రాముల మేలిమి గోమము లేక వానికి సరిపడ నగదు పేదలకు అందజేయాలి దీనిని ఫిత్రా అంటారు రంజాన్ పండుగకు ముందే జకాత్ ఫిత్రాలను పేదలకు ఇవ్వాలి పేదలు కూడా రంజాన్ ను సంతోషంగా జరుపుకోవాలని దీని అంతరార్థం పేదరికం లేని సమాజం నిర్మాణమే రంజాన్ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం.

**ముస్తాబైన మసీదులు ఈద్గాలు:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని అన్ని మసీదులు ఈద్గాలను ప్రత్యేకంగా అలంకరించారు ప్రార్థనలను అనుకూలంగా ముస్తాబు చేశారు అనంతరం మసీదు ఈదగాలలో ప్రత్యేక ప్రార్థనలు జరుగుతాయని మత గురువులు తెలిపారు పండుగ రోజు ఇలా :రంజాన్ పండుగ రోజు ముస్లింలు తెల్లవారుజామున ఫజర్ నమాజ్ కు ఆ నమాజ్ ను ఆచరిస్తారు కొత్త వస్తువులు ధరించి మసీదులు వద్దకు చేరుకొని సామూహికంగా ప్రత్యేక వర్తిస్తూ ఆయా పట్టణాల గ్రామాల పొలిమేరలు ఈద్గాలను వద్దకు వెళతారు ఈ సందర్భంగా అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ జిల్లా గొప్పవారు ఎవరు ఆరాధనకు అర్హులు కారు అల్లా గొప్పవాడు సర్వ పోత్రాలు అలాగే చెల్లు అని ప్రార్థన ఈద్గాలు రెండు రకాలు ప్రత్యేక సమాజన్ను అందరిస్తారు నమాజ్ పూర్తయి తర్వాత ముస్లిం బాయిలు ఒకరికొకరు ఈద్ ముబారక్ చెప్పుకుంటారు అనంతరం ఇళ్లకు వెళ్లి అన్ని వర్గాల స్నేహితులకు విందులు ఇస్తారు ప్రత్యేకంగా కీర్ కుర్మా పాయసం వండుతారు.

# యువతకు అండగా కూటమి ప్రభుత్వం

### యువగళం హామీ నిలబెట్టుకున్న లోకేష్
### టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు



జాబ్ క్యాలెండర్ కాపీలను ప్రదర్శిస్తున్న జగన్మోహన్ రాజు ,పార్టీ నాయకులు

రాజంపేట,మార్చి 20 ప్రభాతవార్త
వైసిపి హయాంలో యువతకిచ్చిన మాట నిలబెట్టుకోలేదని, అదే నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఉగాదికి జాబ్ క్యాలెండర్ ప్రకటించారని టిడిపి అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. యువతకు ఎప్పుడు కుటుంబ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 20 నెలల కాలంలోనే 6,28,347 ఉద్యోగాలు కల్పించిన చరిత్ర కూటమి ప్రభుత్వానిదని కొనియాడారు. తాజాగా 10,060 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి క్యాలెండర్ విడుదల చేయడం శుభపరిణామమని తెలిపారు. గత వైఎస్ జగన్ పాలనలో యువత తీవ్ర అన్యాయానికి గురైందని జగన్మోహన్ రాజు విమర్శించారు. ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి నిరుద్యోగులను నమ్మించి వంచించారని, పరిశ్రమలను తరిమేసి 34 లక్షల మంది యువత భవిష్యత్తును నాశనం చేశారని మండిపడ్డారు. జగన్ హయాంలో ఉపాధి లేక వేలాది మంది యువత ఆత్మహత్యలు చేసుకున్నారని, నిరుద్యోగ రేటులో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపిన ఘనత జగన్‌కే దక్కుతుందని ఆయన ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం యువతకు అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. పారదర్శకంగా, వేగవంతంగా నియామక ప్రక్రియ చేపట్టడమే ప్రభుత్వ లక్ష్యమని, గ్రూప్1, గ్రూప్ 2 తో పాటు పోలీస్, విద్య, ఎక్సైజ్ శాఖల్లో భారీగా పోస్టులను భర్తీ చేస్తున్నామని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మండల పార్టీ అధ్యక్షుడు మేడికొండ రవికుమార్ నాయుడు, ప్రధాన కార్యదర్శి సుబ్బరాజు, మాజీ అధ్యక్షుడు టీ. సంజీవరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మందా శ్రీనివాసులు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి రాంనగర్ నరసింహా, పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్.కె కరీం, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, సిద్ధిక్, ముని బాల తదితరులు పాల్గొన్నారు.

### ఆర్టిపిపికి మైలవరం రిజర్వాయర్ నుంచి
# మరో 1.30 టిఎంసిల నీరు

ఇక బ్రహ్మం సాగర్ నుంచి నీటి సరఫరా బంద్.. రెండో పైప్ లైన్ నిర్మాణానికి ఏపీ జెన్కో టెండర్లు



రాయలసీమ ధర్మల్ పవర్ స్టేషన్



ప్రస్తుతం మైలవరం నుంచి ఉన్న పైప్ లైన్

రాజంపేట, మార్చి 20 ప్రభాతవార్త.
రాయలసీమ ధర్మల్ పవర్ స్టేషన్ అవసరాలకు మైలవరం రిజర్వాయర్ నుంచి మరో 1.30 టీఎంసీల నీటిని కేటాయిస్తూ ప్రభుత్వం జిఓఎం ఎస్ 4 జారీ చేసింది. ప్రస్తుతం ఆర్టీపీపికి 1.30 టీఎంసీల నీటిని విడుదల చేస్తున్నారు. దీనికి సంబంధించి అందుబాటులో ఒక పైప్లైన్ ఇప్పటికీ ఉంది. అలాగే బ్రహ్మం సాగర్ రిజర్వాయర్ నుంచి కూడా 1.40 టీఎంసీల నీటిని విడుదల చేస్తున్నారు. దీనికి తోడు నెలకు 1.5 కోట్ల కరెంట్ బిల్లులు వస్తున్నాయి. బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ ఆయికట్టుకు నీరు, తాగునీటి అవసరాలకు సరిపోనీ పరిస్థితిలో మైలవరం నుంచి నీటిని విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనివలన కొత్త పైప్ లైన్ నిర్మాణాన్ని చేపట్టాల్సి వచ్చింది. రెండో పైప్లైన్ నిర్మాణం పూర్తి అయితే ఏడాదికి మైలవరం, గండికోట నుంచి 2.60 టీఎంసీల నీటిని విడుదల చేస్తారు. ఈ మేరకు ఏపీ జెన్కో శుక్రవారం రెండో పైపు లైన్ నిర్మాణానికి ఉత్తర్వులు జారీ చేసింది. మైలవరం రిజర్వాయర్ నుంచి ఆర్టిపిపి సుమారు 8 కిలోమీటర్ల దూరం ఉంది. ఎనిమిది కిలోమీటర్ల దూరానికి 1500 ఎంఎం డయా పైప్ లైన్ మంజూరు అయింది. టెండర్లకు చివరి గడువు ఏప్రిల్ 8 కాగా, ప్రీబిడ్ సమావేశం 26న జరుగుతుంది. ప్రైస్‌బిడ్ ఏప్రిల్ 15న తెరుస్తారు.

### అకాల వర్షానికి నేలవాలిన
# మొక్కజొన్న, అరటి తోటలు

40ఎకరాల్లో మొక్కజొన్న
10 ఎకరాల్లో అరటి తోటలు నేలపాలు



మొలకలచెరువు మార్చి 20 ప్రభాతవార్త
ములకలచెరువు మండలంలో కురిసిన అకాల వర్షానికి పలు గ్రామాల్లో మొక్కజొన్న అరటి తోటలు నేలమట్టమయ్యాయి. దీంతో రైతన్నలకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షంతో పాటు ఈదురుగాలులకు ములకలచెరువు మండలంలోని దేవులచెరువు, పర్తికోట గ్రామాల్లోని రైతులు చంద్రశేఖర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, చిన్న రెడ్డి, తదితరులు అత్యధికంగా మొక్కజొన్న పంటను సాగు చేసారు. పంట ప్రస్తుతం కోత దశలో ఉండడంతో ఈదురుగాలులకు పూర్తిగా నిలవట్టమైంది. అదేవిధంగా ఆవులు వారి పల్లి చెందిన మల్ రెడ్డి పది ఎకరాల్లో అరటి తోటను సాగు చేశాడు. అరటి తోట ప్రస్తుతం కోత దశలో ఉండడంతో ఈ ఈదురు గాలులతో పాటు వర్షానికి అరటి గెలలు పూర్తిగా నెలమట్టమయ్యాయి. దీంతో అరటి రైతుకు సుమారు 20 లక్షలు నష్టం రాగా, మొక్కజొన్న రైతులకు 10 లక్షలు నష్టం వచ్చినట్లు బాధితులు వాపోయారు. ప్రభుత్వం పంట నష్టం అంచనా వేసి రైతులను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# తాగునీటి కోసం రోడ్డు ఎక్కిన మహిళలు



సిద్ధవటం, మార్చి 20 ప్రభాతవార్త
ప్రభుత్వాలు మారిన మా తలరాతలు మారలేదని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు ప్రజా సమస్యలు పరిష్కారం కాలేదని పలుమార్లు తాగునీటి సమస్య పరిష్కరించాలని సచివాలయం చుట్టూ ప్రదర్శన చేసిన స్పందించే నాధుడే కరువయ్యారని మహిళలు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు సిద్ధవటం మండలంలోని మాధవరం గ్రామం, లోని వెంకటేశ్వరపురంలో గత10 రోజులుగా త్రాగునీరు రావడం లేదని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం శూన్యమని రాష్ట్రంలో ప్రభుత్వం మారిన ప్రజా సమస్యలు పరిష్కారం కాలేదని త్రాగునీరు కొనుగోలు చేసి తీసుకెళ్లే పరిస్థితి ఏర్పడిందని మహిళలు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా శుక్రవారం పంచాయతీ వార్డు మెంబర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ త్రాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నామని సమస్య పరిష్కారం చేయాలని పలుమార్లు ఫిర్యాదు చేసిన పరిష్కారం కాలేదని సమస్య పరిష్కారం కాకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆ ప్రాంత ప్రజలు మహిళలు పాల్గొన్నారుఈ విషయమై పంచాయతీ సెక్రటరీ లక్ష్మీ నరసయ్య వివరణ కోరగా వెంకటేశ్వరపురం గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కారం చేస్తామని తెలిపారు.

# గ్రామీణాభివృద్ధి వేగవంతం



చిన్నమండెం మార్చి 20 ప్రబాతవార్త:
అన్నమయ్య జిల్లా పరిధిలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన పలు కీలక పనులు, రోడ్ల నిర్మాణం, రైతు బజార్ ఏర్పాట్లు వంటి పనులకు గత 45 రోజులలో జిల్లాలో రూ.37 కోట్ల వ్యయంతో 92 కిలోమీటర్ల కొత్త రహదారుల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసిన పనులు మార్చి 31 లోపు విజయవంతంగా పూర్తిచేసి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం చిన్నమండెం మండలంలోని పలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన పనులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పరిశీలించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ పర్యటనలో భాగంగా అన్నమయ్య జిల్లాలో రైతుల ఆర్థికాభివృద్ధి మరియు నేరుగా మార్కెట్ సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ప్రాధాన్యతనిస్తూ చిన్నమండెం గ్రామంలో 20 లక్షల రూపాయల అంచనాల వ్యయంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద చేపట్టిన గ్రామీణ హాట్ (రైతు బజార్) పనులను ప్రత్యక్షంగా పరిశీలించి పనుల నాణ్యత, అమలు స్థితిని పరిశీలించారు. చిన్నమండెం నుండి కాలిబండ రోడ్ మీదుగా ఏపీ మోడల్ స్కూల్ వరకు రూ.20 లక్షల వ్యయంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్ పనులు పూర్తయ్యి ప్రస్తుతం క్యూరింగ్ దశలో ఉన్నాయి. ఇది విద్యార్థులు మరియు స్థానిక ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యాన్ని అందుబాటులోకొస్తుందని తెలిపారు. నడిగడ్డపల్లి నుండి పడమటికోన గ్రామపంచాయతీ వరకు రూ.93 లక్షల వ్యయంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్ నిర్మాణం పూర్తి కాగా, ప్రస్తుతం క్యూరింగ్ దశలో కొనసాగుతోంది. ఈ రహదారి ద్వారా గ్రామాల మధ్య అనుసంధానం పెరుగుతుందన్నారు. బెస్తపల్లి నుండి కాయలవండ్లపల్లి వరకు రూ.139 లక్షల వ్యయంతో పూర్తయిన బీటీ రహదారిని పరిశీలించారు. ఈ రహదారిపై కాజ్‌వే నిర్మాణ పనులు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయి. పనులు పూర్తయిన తర్వాత రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయని తెలి పారు.

### మూగజీవాల దాహార్తి తీరుస్తున్న
# ఉపాధి హామీ నీటి తొట్టెలు.

తంబళ్లపల్లె మార్చి 20 ప్రభాతవార్త :
మండలం లో ఉపాధి హామీ పథకంలో భాగంగా డ్వామా పీడీ వెంకటరత్నం, ఏపీడి నందకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పశువుల దాహార్తి తీర్చడానికి 34 పశువుల తాగునీటి నీటి తొట్లు నిర్మించారు. శుక్రవారం ఉపాధి హామీ ఎపిఓ అంజనప్ప తంబళ్లపల్లె మండలంలో పలు పశువుల తాగునీటి తొట్లు పరిశీలించి పశువుల దాహార్తి తీరడం పై హర్షం వ్యక్తంచేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నిర్మించిన పశువుల తాగునీటి తొట్టెలు మారుమూల గ్రామీణ ప్రాంతాల రహదారుల్లో నిర్మాణం జరిగి నీటి సరఫరా జరుగుతోందని తెలిపారు. వేసవి దృశ్యా మండలంలోని పలు పంచాయతీలలో పాడిరైతులు ఇంకా పశువుల నీటి తొట్టెలు కావాలని కోరుతున్నారని పశువులకు తాగునీరు అవసరం ఉండి కచ్చితంగా నీరు సరఫరా ఉండే ప్రదేశాలలో నీటి తొట్టెలు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. ఆయన వెంట క్షేత్ర సహాయకుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



### మాంసం ప్రియులను
# దొచుకొంటున్న కటిక వ్యాపారస్తులు

### అధికారులు దాడులు చేయాలంటున్న మాంసం ప్రియులు



వేంపల్లె మార్చి 20 ప్రభాతవార్త
ఉగాది, రంజాన్ పండుగలను దృష్టిలో పెట్టుకొని కటిక వ్యాపారస్తులు మాంసం ప్రియులను దొచుకొంటున్నారు. ఇష్టానుసారంగా కటిక వ్యాపారస్తులు ధరలను నిర్ణయించి విక్రయాలు సాగిస్తున్నారు. జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో ఎక్కడ లేని మాంసం ధరలు వేంపల్లెలో ఉన్నాయి. వేంపల్లెలోని జడ్పీ కాంప్లెక్స్ వెనుక వైపు, బ్యాంకు సర్కిల్, మైయిన్ బజార్, గండి రోడ్డులో ప్రాంతాల్లో ఉన్న కటిక వ్యాపారస్తులు కేజి రూ 900 లను విక్రయిస్తుండగా అర్థకేజీ వీధి వద్ద కేజీ రూ 850 విక్రయిస్తున్నారు. మామూలుగా అయితే కేజీ రూ 700 నుండి 750 కు ఉండాల్సి ఉంది. పండుగలను అదునుగా చేసుకొని ఇష్టాసారంగా ధరలు పెంచి మాంసం విక్రయాలు చేస్తున్నారు. పేదలు మాంసం వద్దకు వెళ్లాలంటే భయపడుతున్నారు. చికెన్ దుకాణాదారులు కూడ సిండికేట్ అయ్యి కేజీ 300 పెట్టి విక్రయాలు చేస్తున్ననారు. పండుగ పూట మాంసం తినాలంటే ధరలను చూసి తినలేక పోతున్నారు. పోలీసు, రెవెన్యూ, పంచాయతీ అధికారులు, పశుసంవర్ధక శాఖ అధికారులు ఒక్కరూ కూడ మాంసం విక్రయాలు ధరలపై పట్టించుకోక పోవడంతో కటిక వ్యాపారస్తులకు అడ్డు అదుపు లేకుండా పోయింది. పండుగ పూట మాంసం ప్రియులకు మాంసం అదేవిధంగా ధరలు పెట్టిందేకు అధికారులు కటిక దుకాణాలపై దాడులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. పంచాయతీ అధికారి కూడ కటిక దుకాణాలపై దాడులు చేసి ధరలను అదుపులోకి తీసుకొని రావాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

# బీటెక్ రాజకీయ మనుగడ కోసమే తెర పైకి వివేకా కేసు

అవినాష్ క్రేజ్ ముందు బిటెక్ రవి రాజకీయాలు బలాదూర్... బిటెక్ ప్రజలకు చేసింది శూన్యం

బిటెక్ రవిపై వైసీపీ నేతల ఘాటు విమర్శలు



**పులివెందుల, మార్చి 20 , ప్రభాతవార్త :**
బీటెక్ రవి రాజకీయ మనుగడ కోసమే తెరపైకి వివేకా హత్య కేసును వాడు కుంటున్నారని, అవినాష్ క్రేజ్ ముందు బిటెక్ రవి రాజకీయాలు బలాదూర్ అని బిటెక్ రవి వ్యాఖ్యలపై వైసీపీ నాయకులు స్పందించారు. శుక్రవారం స్థాని క జగన్ క్యాంప్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైసిపి నేతలు మున్సిపల్ మాజీ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, మాజీ వైస్ చైర్మన్ హాఫీజ్, పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి లు మాట్లాడుతూ అవినాష్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత బీటెక్ రవికి లేదని, వివేకానందరెడ్డి హత్య కేసు లేకుంటే రాజకీయంగా బీటెక్ ఎలాంటి ప్రాధా న్యం ఉండదని, సునీతమ్మ వెనుక తిరుగుతూ అనవసర అంశాల్లో జోక్యం చే సుకుంటూ రాజకీయ లాభాలు పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించా రు. కేసులో ఎవరికి ఏ సెక్షన్ పెట్టాలి, ఎవరికీ ఏ శిక్ష పడాలి అన్నది కోర్టుల పని కాని, సునీతమ్మ నీవు జడ్జిలుగా వ్యవహరించడం సరికాదన్నారు. గత రెం డేళ్లలో ప్రజలకు ఉపయోగపడే పనులు చేయ కుండా నెలకు ఒకసారి పులి వెందులకు వచ్చి వివేకా కేసుపై మాట్లాడటం, తిరిగి కనిపించకపోవడం తప్ప మరేదీ చేయలేదని విమ ర్శించారు.ఏ అర్హత ఉందని నువ్వు చర్చకు సిద్ధం అ ని అడుగుతున్నావు, ఊర్లో పెళ్లికి ఎవర్రో హడావుడి అన్నట్లు నీ గోల ఏంటో ఎవ్వరికీ అర్థం అవ్వడం లేదన్నారు. ప్రపంచంలోనే ఇదొక వింత అని చంపినో డికి, సునీతమ్మ కి ఒక్కడే లాయర్, ఆదుకుంటున్న చంద్రబాబుకు ముగ్గురికి ఒక్కరే లాయర్ అని, ఇంత వింత గురించి మాట్లాడే నీకు అవార్డులు ఇవ్వాలి అని సాక్షిని కాదు నిన్ను పెట్టి మహానటి సినిమా తీసుంటే కచ్చితంగా ఆ స్కార్ కంటే పెద్ద అవార్డు వచ్చి ఉండేది అన్నారు. అవినాష్‌రెడ్డిపై అనేక ఆరో పణలు వచ్చినప్పటికీ కోర్టుల్లో పిటిషన్లు కొట్టివేయబడ్డ ద్వారా, న్యాయం గెలి చిందన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు కలిసి అవినాష్ రెడ్డి ప్ర తిష్టను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో అవినాష్ రెడ్డి ప్రజాదరణ ముందు ఈ విమర్శలు నిలవవని, ప్రజలు నిజం తెలుసుకు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ వరప్రసాద్, మార్కె ట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, మాజీ వైస్ చైర్మన్ హాఫీజ్, పట్టణ అధ్యక్షు డు గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కిషోర్, కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి వైసీ పీ నాయకులు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బాలింతమ్మ తిరుణాల



**కలసపాడు, మార్చి 20 ప్రభాతవార్త:**
మండలంలోని లింగారెడ్డి పల్లి గ్రామంలో శుక్రవారం బాలింతమ్మ తిరుణాల అంగరంగ వైభవంగా జరిగింది. తిరుణాలలో భజన, గురు ప్రసాద్ భజన కార్యక్రమం, కోలాటం నిర్వహించారు. అంతేకాకుండా బండలాగుడు పోటీలకు గెలుపొందిన వృషభ రాశులకు బహుమతులు అందజేశారు. సాయికి మొదటి బహుమతి 50 వేల రూపాయలు అందజేశారు. రెండవ బహుమతి ఉమ్మారెడ్డి శ్రీవల్లికి అందజేశారు. అలాగే మొత్తం ఐదు బహుమతులను గెలుపొందిన వా రికి పరిధిలో ఇచ్చామని గ్రామ పెద్దలు తెలిపారు.

## వివేకా హత్యకేసుపై
# అవినాష్‌రెడ్డికి మాట్లాడే అర్హతే లేదు

ఎంపి ప్రెస్ మీట్‌లు ఆస్కార్ అవార్డులిచ్చే రేంజ్

బిటెక్ రవి సంచలన ఆరోపణలు



**వేంపల్లె: మార్చి 20 ప్రభాతవార్త**
మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్యకేసు విషయంపై కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికీ మాట్లాడేందుకు అర్హతే లేదని తెలుగుదేశం పార్టీ పులి వెందుల నియోజకవర్గం ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) అన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ గుండెపోటు అనే పదాన్ని వాడుకున్నది ఎంపీ వైఎస్ అవినాష్ అని, స్పాట్ పెట్టింది, స్పాట్ కు పోయింది, స్పాట్ లో క్లీన్ చేసింది వారేనని సం చలన ఆరోపణలు చేశారు. కడప ఎంపి ప్రెస్ మీట్ లు చూస్తుంటే ఆస్కార్ అవార్డులు ఇచ్చే రేంజ్ లో ఉన్నాయని, అసలు సెక్షన్ 201 అంటే తెలుసా అని బిటెక్ రవి ప్రశ్నించారు. హత్య జరిగిందని తెలిసి సాక్ష్యాలను తారుమారు చేసిన అవినాష్ రెడ్డి తప్పించుకుని ప్రసక్తే లేదన్నారు. అలాగే వైఎస్ వివేకా కుమార్తె సునీతరెడ్డి గుండెపోటు చెప్పిందని ఆమెపై ప్రచారం చేయడం తగ దన్నారు. ఏపి సిఎం చంద్రబాబుకు, సునీతరెడ్డి సహకారం ఎందుకని మం డిపడ్డారు. ఒకవేళ సునీతకు రాజకీయ కోరిక ఉండింటే ఎంపిగా అవినాష్ రెడ్డి ఈరోజు ఉండేవారు కాదని, ఎంపి పదవి సునీత పెట్టిన బిక్ష అన్నారు. ఇప్ప టికే కోర్టుల చుట్టూ అవినాష్ రెడ్డి తిరుగుతున్నారని, కర్మ సిద్ధాంతం కచ్చితం గా ఉందని, అందులోంచి తప్పించుకునే ప్రసక్తే లేదన్నారు. అంతేకాకుండా సిఐ అశోక్ రెడ్డి పెద్ద అవినీతి పరుడని, ప్రభుత్వం సస్పెండ్ చేసిన విషయాన్ని వెల్లడించారు.

## యువత ఆశలపై నీళ్లు చల్లిన జాబ్ క్యాలెండర్



**తొండూరు, మార్చి 20 ప్రభాతవార్త:**
మండలంలో జరిగిన అభ్యుదయ వేదిక సమావేశం లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యా లెండర్‌పై అఖిల భారత అభ్యుదయ వేదిక కడప జి ల్లా ఉపాధ్యక్షులు కుప్పం వాసుదేవాచారి తీవ్ర స్థాయి లో విమర్శలు గుప్పించారు. "ఇదేనా జాబ్ క్యాలెండర్ అంటే?" అంటూ ఆయన ప్రశ్నించారు. భారీగా ఉ ద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి, తక్కువ పోస్టులతో యువత ఆశలను నెరవేర్చకుండా ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తోందని ఆయన ఆరోపించారు. వాసుదేవాచారి మాట్లాడుతూ, రాష్ట్రంలో వేల సంఖ్యలో ఖాళీలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగాల సంఖ్య మాత్రం చాలా స్వల్పంగా ఉందన్నారు. ఇది యువతకు ఉపశమనం కలిగించే చర్య కాదని, కేవలం ప్రకటనలకే పరిమితమైన చర్యగా మిగిలిపోతుందని విమర్శించారు. "జాబ్ క్యాలెండర్ అంటే నిరుద్యోగులకు దిశానిర్దేశం చేయాలి. కానీ ఈ క్యాలెం డర్ యువతను మరింత అయోమయంలోకి నెట్టింది" అన్నారు. ఇక ఎన్నికల సమయంలో ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీ గురించి ఎక్కడా ప్రస్తావన లేకపోవ డాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి, ఇప్పు డు ఆ అంశాన్ని పూర్తిగా పక్కన పెట్టడం యువతను అవమానించడమే" అని మండిపడ్డారు. ప్రభుత్వంపై నమ్మకం ఉంచిన నిరుద్యోగ యువతకు ఇది పెద్ద ద్రోహమని పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం లక్షల మంది విద్యార్థులు చదువు పూర్తిచేసి ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారని, వారికి సరైన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. కానీ ప్రస్తుతం ప్రభుత్వం తీసు కుంటున్న నిర్ణయాలు యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పారదర్శకంగా, సమగ్రంగా అన్ని ఖాళీలను ప్రకటించి, వేగంగా నియామకాలు చేపట్టాలి" అని ఆయన డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి, పూర్తి స్థాయి ఉద్యోగ నియా మక ప్రణాళికను ప్రకటించాలని, నిరుద్యోగ భృతి అంశాన్ని కూడా అమలు చేయాలని అఖిల భారత అభ్యుదయ వేదిక డిమాండ్ చేసింది.

## భూ కబ్జాదారుల భరతం పడతాం



**సిద్ధవటం మార్చి 20 ప్రభాతవార్త**
భూకబ్జా చేస్తే చర్యలు తప్పవని మండల తాసిల్దార్ తిరుమల బాబు తెలి పారు. మండలంలోని శాఖరాజు పల్లి రెవిన్యూ సర్వేనెంబర్ 424ఉప్పరపల్లి గ్రామం నందు అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం ఉప్పరపల్లి గ్రామంలో మాట్లాడుతూ ప్రభుత్వ డీకేటి స్థలాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా గృహ నిర్మాణ పనులు చేపడితే చర్యలు తప్పవని గృహాలు నిర్మిస్తున్న స్థలా లకు సంబంధించి పత్రాలు చూడాలని వీఆర్వో హరికృష్ణకు ఆదేశించామని తెలి పారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు జనబాట

విద్యుత్ ఏఈ జయచంద్ర



**సిద్ధవటం మార్చి 20 ప్రభాతవార్త**
విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు జన బాట కార్యక్రమం నిర్వహిస్తున్న ట్లు విద్యుత్ ఏఈ జయచంద్ర తెలిపారు మండలంలోని బెటాలియన్ సమీపాన శుక్రవారం జన బాట, కార్యక్రమం్న నిర్వహించారు ఈ సందర్భంగా విద్యుత్ ఏఈ జయచంద్ర మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కా రం కోసం ప్రతి హౌస్ టు హౌస్ తిరిగి సమస్యలు పరిష్కారం చేస్తున్నామని విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తా మని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న తాసిల్దార్‌కి సన్మానం



**యర్రగుంట్ల మార్చి 21 ప్రభాతవార్త:**
యర్రగుంట్ల మండల తహసిల్దార్ గా పనిచేసిన శోభన్ బాబు బదిలీ అయిన నేపథ్యంలో శుక్రవారం యర్రగుంట్ల తహసిల్దార్ కార్యాలయం నందు యర్ర గుంట్ల రేషన్ డీలర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ నాయుడు మాట్లా డుతూ తాసిల్దార్ శోభన్ బాబు యర్రగుంట్ల పట్టణ ప్రజలకు ఎనలేని సేవలను అందించారని నిరంతరం కార్యాలయంలో అందుబాటులో ఉంటూ సత్వరమే సమస్యలను పరిష్కరిస్తూ ఎంతగానో కృషి చేశారని అలాంటి వ్యక్తి బదిలీ కావ డం ఒకపక్క బాధాకరం మరోపక వృత్తి పట్ల బదిలీపై వెళ్లడం సంతోషకరంగా ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ కొండారెడ్డి మస్తాన్. వెంకటేశు భాష. పాల్గొన్నారు.

## తహసీల్దార్ అమరేశ్వరికు ఘన వీడ్కోలు



**నందలూరు, మార్చి 20 ప్రభాతవార్త:**
తహసీల్దార్ అమరేశ్వరి బదిలీపై ఎర్రగుంట్ల మండలానికి వెళ్తున్న సందర్భం గా శుక్రవారం రెవెన్యూ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భం గా పూలమాలలు, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీ ల్దార్ మోహనకృష్ణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుశీల్ కుమార్, మండల సర్వేయర్ శ్రీరాములు, గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు తాగు నీటి కొరకు
# వాటర్ ట్యాంక్ అందజేత



**సుండుపల్లి ,మార్చి 20,ప్రభాతవార్త:**
మానవత సంస్థ కార్యవర్గ సభ్యుడు మేకల ఉస్మాన్ బాషా దాతృత్వంతో తిమ్మసముద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఉర్దూ)కు 500 లీటర్ల వాటర్ ట్యాంక్‌ను అందజేశారు. విద్యార్థులకు తాగునీటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ సహాయం అందించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, స్థానికులు ఆయన సేవా మనోభావాన్ని అభినందించారు. మానవత సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ సమాజంలో అవసరమైన చోట స హాయం అందించడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ వాటర్ ట్యాంక్ ద్వారా పాఠశాలలో తాగునీటి సౌకర్యం మెరుగుపడి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, మానవత సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## దేవస్థానం నిర్మాణానికి భూమి పూజ



**వేంపల్లె: మార్చి 20 ప్రభాతవార్త**
స్థానిక హరిజనవాడలో శ్రీఆంజనేయస్వామి దేవస్థానం నిర్మాణానికి టిడిపి ఇంఛార్జీ బిటెక్ రవి భూమిపూజ చేశారు. శుక్రవారం స్థానిక టిడిపి నాయకుల తో కలిసి భూమిపూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే ఆలయ ని ర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ద్వారా రూ.10 లక్షలు మం జూరుకు బిటెక్ రవి కీలకపాత్ర పోషించారు. అవసరమైన మిగిలిన నిధులను బిటెక్ రవి, మరికొంతమంది దాతల సహకారంతో సమకూర్చి ఆలయాన్ని శ్రేష్ఠంగా నిర్మిస్తున్నట్లు బిటెక్ రవి, ఆ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. అం తేకాకుండా హరిజనవాడకు చెందిన 15 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చు కున్నారు. వీరిని సాదరంగా ఆహ్వానం పలికి కండువా ధరించారు. టిడిపిలోకి చేరిన వారు మాట్లాడుతూ ఏపి సిఎం చంద్రబాబు పాలన పట్ల, నియోజ కవర్గంలో బిటెక్ రవి చేస్తున్న వివిధ అభివృద్ధి పనులపై ఆకర్షితులై పార్టీలోకి చేరినట్లు వెల్లడించారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం టిడిపి కూటమి ప్రభు త్వంతోనే సాధ్యమని అభిప్రాయపడ్డారు. అనంతరం టిడిపి సీనియర్ నేత మల్లంగి సుధాకర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఉగాది విందులో బిటెక్ రవి, టిడిపి వేంపల్లె ఇంఛార్జీ రఘునాథ్ రెడ్డి, ఇతరత్రా నాయకులు పాల్గొన్నారు. ఈ కా ర్యక్రమంలో కన్వీనర్ రామమునిరెడ్డి, నాయకులు షబ్బీర్, దిల్మాంగే, శివసా గర్ రెడ్డి, వేమా, మహమ్మద్, డక్కారమేష్, బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## రంజాన్ పండుగకు ఏర్పాట్లు పూర్తి

**పీలేరు మార్చి 20 ప్రభాతవార్త:**
రంజాన్ పండుగకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ముఫ్తి అబ్దుల్లా అన్నారు. శుక్ర వారం స్థానిక మదనపల్లెరోడ్డులోని ఈద్గా వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా పట్టణంలోని ముస్లిం సోదరులు క్రమశిక్షణతో ప్రశాంతంగా ఈద్గా వద్దకు చేరుకుని ప్రార్థనలు నిర్వహించు కోవాలని సూచించారు. శనివారం ఉదయం ఈచ్‌ఎల్ ఫితర్లో భాగంగా ఉద యం 8.30 గంటలకు ప్రార్థనలు ప్రారంభమవుతాయని తెలిపారు. సీఐ యు గంధర్ మాట్లాడుతూ రంజాన్ను పురష్కరించుకుని ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా ఉదయం 10 గంటల వరకు మదనపల్లె మార్గం నుంచి వచ్చే వాహ నాలు జాతీయ రహదారిగుండా రావాలని కోరారు.

## ముస్తాబైన జామియా మసీదు ఈద్గా



**నందలూరు, మార్చి 19 ప్రభాతవార్త:**
రంజాన్ మాసం ఉపవాసాలు ముగిసిన సందర్భంగా నాగిరెడ్డిపల్లి జామి యా మసీదు ఈద్గా వద్ద శనివారం ఉదయం 7 గంటలకు ప్రత్యేక నమాజ్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముఫ్తీ మహమ్మద్ ఉస్మాన్ న మాజ్ నిర్వహించనుండగా నిర్వాహకులు బషీర్ అహమ్మద్, షాకిర్ హుస్సేన్, మాజీ ఏజీపీ షేక్ మహమ్మద్ అలీ మైనారిటీ సోదరులందరూ హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

## ఎస్సీ, ఎస్టీ కేసుపై డీఎస్పి విచారణ

**దువ్వూరు, మార్చి 20, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కృష్ణంపల్లె గ్రామంలో ఉరుసు సందర్భంగా ఒక యు వకుడిని కులం పేరుతో దూషించిన కేసుపై శుక్రవారం మైదుకూరు డీఎస్పి రా జేంద్రప్రసాద్ విచారణ జరిపించారు. సంఘటన ఎలా జరిగిందనే విషయంపై ఫిర్యాదు దారున్ని విచారించారు. అనంతరం అక్కడ ఉన్న సాక్షులను కూడా విచారించి స్టేట్మెంట్‌ను రికార్డు చేశారు. అనంతరం సంఘటన జరిగిన ప్రదే శాన్ని ఆయన పరిశీలించారు.

## వన్‌టౌన్ పీఎస్ పరిధిలో పట్టణంలో ఫుట్ పెట్రోలింగ్



**ప్రొద్దుటూరు క్రైం, మార్చి 20, ప్రభాతవార్త:**
జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు వన్‌టౌన్ పరిధిలోని కేఎంహెచ్ వీధిలో ప్రొద్దుటూరు వన్‌టౌన్ సీఐ వెంకట కొండారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. రోడ్డు ను ఆక్రమించిన దుకాణాదారులు, తోపుడు బండ్ల వారికి పలు సూచనలు చేసి షాపింగ్‌కు వచ్చే ప్రజలకు ట్రాఫిక్ అడ్డంకులు లేకుండా సాఫీగా సాగేందుకు చర్యలు చేపట్టారు. రోడ్డుపై అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తే వాహనాలను సీజ్ చేస్తామని నిర్ణీత ప్రదేశాలలో వాహనాలను పార్కింగ్ చేసుకునేలా వినియో గదారులకు తెలపాలని షాపుల నిర్వాహకులకు సీఐ సూచించారు. ఈ కార్యక్ర మంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రేపే రామేశ్వరం శక్తి జాతర ..

పెద్దమ్మ చిన్నమ్మల ఉత్సవానికి సర్వం సిద్ధం..!





**ప్రొద్దుటూరు మార్చి 20 ప్రభాతవార్త**
చారిత్రక పుణ్యక్షేత్రమైన రామేశ్వరంలో గ్రామ దేవతలు చిన్నమ్మ, పెద్ద మ్మల జాతర మహోత్సవానికి రంగం సిద్ధమైంది. ఐదేళ్ల తర్వాత అత్యంత వైభవంగా జరిగే ఈ వేడుకను వీక్షించేందుకు భక్తులు వేచి చూస్తున్నారు. రేపు సాయంత్రం నుంచి ప్రారంభమయ్యే ఈ జాతరలో సంప్రదాయ క్రతువులకు ప్రాధాన్యత ఇస్తూ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మట్టి రూపంలో కొలువుదీ రనున్న అమ్మవార్లు రేపు సాయంత్రం 4 గంటల నుంచే అమ్మవార్ల విగ్రహాల తయారీ ప్రక్రియ వైభవంగా మొదలవుతుంది. రాత్రి 10 గంటల సమయంలో కోనేటి నరసింహారెడ్డి వంశీయులు ఆజ్ఞాపించిన అనంతరం, కుమ్మరి కులస్థులు పూర్తి సంప్రదాయబద్ధంగా మట్టితో అమ్మవార్ల విగ్రహాలను తీర్చిదిద్దుతారు. కోనేటి వంశీయుల సారథ్యంలో ఉత్సవం అమ్మవార్ల విగ్రహ తయారీ పూర్త య్యాక, కోనేటి వంశీయుల నివాసం నుంచి మంగళవాయిద్యాల నడుమ పంచలోహ పీఠాలను ఊరేగింపుగా దేవతామూర్తుల వద్దకు తీసుకొస్తారు. ఈ జాతర ఘట్టాలన్నీ కోనేటి వంశోద్ధారకుల పర్యవేక్షణలో, వారి అనుమతితోనే శాస్త్రోక్తంగా జరుగుతాయి. కోనేటి కుటుంబ సభ్యులందరూ కలిసి అమ్మవార్లకు ఫలపుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలను సమర్పిస్తారు. గ్రామ శాంతి కోసం ప్రత్యేక క్రతువు భక్తి పారవశ్యం మధ్య నిర్వహించే బలి కార్యక్రమం ఈ జాతరలో ప్రధాన ఘట్టం. పెద్దమ్మకు దున్నపోతును బలి ఇ చ్చిన అనంతరం, ఆ రక్తాన్ని పులగంలో కలిపి రామేశ్వరం గ్రామ వీధుల న్నిటా..పొలి.. చల్లుతారు. గ్రామ రక్షణ కోసం, దుష్టశక్తుల నివారణ కోసం ఈ క్రతువు నిర్వహిస్తారు. అనంతరం గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున మేకలు, పొట్టేళ్లు, నాటుకోళ్లను మొక్కుబడిగా సమర్పించుకుంటారు. ముజా తర సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యు లు విస్తృత ఏర్పాట్లు చేశారు. రామేశ్వరం పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక శోభ తో కళకళలాడుతున్నాయి.

## ఆంధ్రప్రదేశ్‌లో భారీగా ఉద్యోగాల భర్తీ



**పులివెందుల, మార్చి 20, ప్రభాతవార్త :**
రాష్ట్ర ముఖ్యమంత్రి ఉగాదికి జా బ్ క్యాలెండర్ విడుదల చేసి ఇచ్చిన హామీనీ ప్రభు త్వం నిలబెట్టుకుం దనీ, ఆంధ్రప్రదేశ్‌లో భారీగా ఉద్యో గాల భర్తీ చేయడం జరుగుతోందనీ, పెట్టుబడులకు ప్రోత్సాహం ఇస్తోం దని పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) అన్నారు. శుక్రవారం మీడియా తో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పనితీరును ప్రశంసించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నడూ లేని విధంగా ఉద్యోగాల నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమం త్రి, ఉప ముఖ్యమంత్రి మరియు మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తూ యువతకు అవకాశాలు కల్పి స్తున్నారన్నారు. ప్రభుత్వ శాఖలతో పాటు పరిశ్రమల్లో కూడా ఉద్యోగాల భర్తీకి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. రాష్ట్రం లో పెట్టుబడులు పె ట్టే పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, దీని వల్ల యువతకు మ రింత ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాలంలో సచివాలయ ఉద్యోగాలను తప్ప ఇతర రంగాల్లో సరైన ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని ఆరోపించారు. ప్రస్తుతం గ్రూప్1, గ్రూప్2 విభాగాల్లో సుమారు 10,060 ఖాళీలను భర్తీ చేస్తు న్నట్లు తెలిపారు. ఇది రాష్ట్ర యువతకు పెద్ద ఊరట కలిగించే నిర్ణయమ న్నారు. ఈ సందర్భంగా నేడు ప్రపంచవ్యాప్తంగా జరగనున్న రంజాన్ పండుగ ను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# పాక్షిక జాబ్ క్యాలెండర్ సరే.. మరి నిరుద్యోగ భృతి మాటేమిటి

ఏపిసిసి మీడియా ఛైర్మన్ తులసి రెడ్డి



**వేంపల్లె:మార్చి 20(ప్రభాత వార్త )**
కూటమి ప్రభుత్వం ఉగాది పండుగ సందర్భంగా జాబ్ క్యా లెండర్ విడుదల చేయడం పట్ల ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కానీ అదే సమయంలో నిరుద్యోగ భృతి మాటేమిటి? అని తులసిరెడ్డి ప్రభుత్వాన్ని సూ టిగా ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రకటించింది పూర్తి జాబ్ క్యాలెం డర్ కాదని, పాక్షిక జాబ్ క్యాలెండర్ మాత్రమే అని గుర్తు చేశా రు. 2026 మే నుంచి అక్టోబర్ లోపల వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 10,060 పోస్టులను మాత్రమే భర్తీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, మిగతా ఖాళీల మాటేమిటి? నిరుద్యోగ భృతి మాటేమిటి అని తులసి రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో 20 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని, వీరికి ఉద్యోగం వచ్చినంత వరకు నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని కూటమి పార్టీలు తమ మేనిఫెస్టోలో పేర్కొన్నాయని, అయితే కూటమి అధికారంలోకి వచ్చి 21 నెలలైనా నిరుద్యోగ భృతి కింద పైసా కూడా సాయం చేయలేదన్నారు. గడిచిన రెండేళ్ల ఆర్థిక ఏడా దుల్లో ఆ పథకాన్ని అమలు చేయలేదని, 202627 బడ్జెట్లో కూడా పైసా కేటాయించ లేదన్నారు. ఖాళీ ఉన్న మిగతా ప్రభు త్వ పోస్టులు భర్తీ చేయాలని, ఏప్రిల్ నుంచైనా నిరుద్యోగ భృతి ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**CHANGE OF SURNAME**

**SHAIK SODABANDI DASTAGIRI,** residing at D.No: 3-2-24, Porumamilla Road, Badvel, YSR Dist., A.P., hereby declare that I have changed my name from **SHAIK SODABANDI DASTAGIRI** (Old Name) to **SHAIK DASTAGIRI SODABANDI** (New Name)

**CHANGE OF NAME**

I, **SHAIK NASIR KISHORE** (Old Name), W/o. **SHAIK MOHAMMEDALI,** residing at D.No.16/374-26-2, Ghouse Nagar, D.C. Road, Kadapa, YSR Dist-516001, A.P. I declare that I have change my name to **SHAIK NASIRA KISHWORI** (New Name).

## రంజాన్ సందర్భంగా దివ్యాంగులకు మాంసం, గుడ్ల పంపిణీ

### గాజుల బాబయ్య కుటుంబ సేవా కార్యక్రమం



**పులివెందుల, మార్చి 20, ప్రభాత వార్త :**
రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ముద్దనూరు రోడ్డు లోని స్థానిక దివ్యాంగుల కమ్యూనిటీ హాల్ నందు దివ్యాంగులకు పోషకాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రోటరీపురం కౌన్సిలర్ గాజుల సలీమా, గాజుల బాబయ్య కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 25 మంది దివ్యాంగులకు ఒక్కో కుటుంబానికి కిలో చికెన్, 30 కోడిగుడ్ల చొప్పున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి మాట్లాడుతూ, సర్వసృష్టికర్త దృష్టిలో అందరూ సమానులేనని, నిరుపేదలు, అనాథలు, దివ్యాంగుల ఆకలి తీర్చడం ప్రతి ముస్లిం కర్తవ్యమని పేర్కొన్నారు. జకాత్, ఫిత్రా రూపంలో చేసే దానం ప్రపంచంలోనే అత్యంత పవిత్రమైన సేవగా ఆయన అభివర్ణించారు. గాజుల బాబయ్య కుటుంబం చేసిన ఈ సేవా కార్యక్రమం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముందు, దివ్యాంగులకు ఆరోగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని గాజుల బాబయ్య తండ్రి గాజుల ఫక్రుద్దీన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్‌వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, గాజుల బాబయ్య కుటుంబ సభ్యులు బాబా ఫక్రుద్దీన్, నౌషాద్, సనా తదితరులు పాల్గొన్నారు.

## గంగా భవానీకి రాహుకాలాభిషేకం



**బోయకొండ(చౌడేపల్లి), మార్చి 20 ప్రభాతవార్త**
శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మకు రాహుకాలాభిషేకాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి విశేషాభిషేకం, అలంకరణగావించారు. రాహుకాల సమయంలో దంపతుల సమక్షంలో వేద ఆలయ అర్చకులు, పండితులు గోవర్ధనశర్మల ఆధ్వర్యంలో జరిగిన అభిషేకం భక్తులను అలరించింది. అనంతరం పాత కళ్యాణకట్ట భవనంలో అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. పలమనేరు నవీన్‌కుమార్ అతని మిత్రబృందం అన్నదానానికి కూరగాయలను విరాళంగా అందించారు. ఆలయ ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం, అర్చక, అధికార, సిబ్బంది సేవలందించారు.

## బీర పంటను పరిశీలించిన వ్యవసాయాధికారులు



**చౌడేపల్లి, మార్చి 20 ప్రభాతవార్త**
వర్షం కారణంగా నేలకూలిన బీరపంటను వ్యవసాయాధికారులు పరిశీలించారు. " అకాల వర్షం రైతుకు మిగిల్చి అపార నష్టం "అన్న శీర్షికన వార్త వెలువడిన విషయం విధితమే. స్పందించిన వ్యవసాయాధికారులు మోహన్‌కుమార్, హరినాయక్‌లు పంటను పరిశీలించారు. 29ఎ.చింతమాకులపల్లి పంచాయతీ ఖాన్‌సాబ్‌మిట్ట నూరుల్లా బీర పంట వర్షం కారణంగా నేలకొరిగింది. దీంతో అధికారులు పంట నష్టాన్ని అంచనావేసి, ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళతామని రైతుకు హామీ ఇచ్చారు.

## వైష్ణవీమాత ఆలయంలో అలరించిన సౌందర్యలహరి



**చౌడేపల్లి, మార్చి 20 ప్రభాతవార్త**
పుదిపట్లలోగల స్వయంభు వైష్ణవీమాత ఆలయంలో శుక్రవారం మహిళలచే నిర్వహించబడ్డ సౌందర్యలహరి భక్తులను అలరించింది. ఉదయాన్నే అమ్మవారికి మహిళార్చకురాలు శ్రావణి ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం విశేష అలంకరణగావించారు. ఆలయంలో జరుగుతున్న వసంత నవరాత్రుల సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. రామసముద్రం రమేష్, సుమలతలు ఉభయదారులుగా వ్యవహరించారు. ఆలయ నిర్మాణకర్త వినోద్‌కుమార్‌రెడ్డి భక్తులకు పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు.

## అంబరాన్నంటిన గంగజాతర సంబరాలు



**చౌడేపల్లి, మార్చి 20 ప్రభాతవార్త**
మండలంలోని పలు గ్రామాల్లో గంగజాతర్ల సంబరాలు అంబరాన్నంటాయి. పందిళ్ళపల్లి, శెట్టిపేట పంచాయతీ గ్రామాల్లో ఉగాది అయిన మరుసటి రోజున గంగజాతర్లు నిర్వహిస్తారు. గ్రామదేవతలకు విశేష పూజలు నిర్వహించి పొంగళ్ళు ఏర్పాటు చేసారు. బాలసముద్రం, శ్యామరాజుఇండ్లు, చుక్కావారిపల్లి, మేకలచిన్నేపల్లి తదితర గ్రామాల్లో ప్రతి ఇంటి నుంచి మహిళలు దీపాలను ఆలయాల వద్దకు తీసుకొచ్చి ఆరాధించారు. ఆయా గ్రామాల్లో అందరూ కలసి సహపంక్తి భోజనాలు చేసారు.

## 24న నిమ్మనపల్లె వారపుసంత వేలంపాట

**నిమ్మనపల్లె, మార్చి 20 ప్రభాతవార్త :**
అన్నమయ్యజిల్లా మండల కేంద్రమైన నిమ్మనపల్లెలో వారపు సంత వేలం పాటలు ఈనెల 24న నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జ్ ఎంపిడిఓ బాలరాజు నేడొక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు తగిన దరావత్తుతో హాజరై వేలం పాటల్లో పాల్గొనాలని ఆయన సూచించారు.




## స్వర్ణ గ్రామ సచివాలయం సందర్శిన



**నిమ్మనపల్లె, మార్చి 20 ప్రభాతవార్త :**
అన్నమయ్య జిల్లా నిమ్మనపల్లె మండలంలో శుక్రవారం స్వర్ణగ్రామ సచివాయాలన్ని ఎంపిడిఓ, ఏఓలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్ణ గ్రామ సచివాలయలంలోని రికార్డులు, అటెండెన్స్ రిజిష్టర్‌లు సరిగ్గా ఉన్నాయా లేవా అన్న వాటిని పరిశీలించారు. అనంతరం ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరువయ్యేలా చర్యలు తీసుకొని రికార్డులు ఎప్పటికప్పుడు సరి చూసుకోవాలన్నారు. వీరితోపాటు గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రజారోగ్యంతో

## చెలగాటమాడితే ఉపేక్షించం

### ఎమ్మెల్యే షాజహాన్ భాష

**మదనపల్లె క్రైమ్, మార్చి 20 ప్రభాతవార్త.**



మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, అక్కడ నెలకొన్న సమస్యలపై శాసనసభ్యులు ఎం. షాజహాన్ భాష శుక్రవారం అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి పనితీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో మందుల కొరత, సెక్యూరిటీ పరంగా ఎదురవుతున్న లోపాలను ఎమ్మెల్యే ఎత్తిచూపారు. పేద ప్రజలు నమ్మి వచ్చే ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు లేవని బయటకు పంపడం సరికాదని అధికారులను హెచ్చరించారు. అలాగే ఆసుపత్రి ప్రాంగణంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారన్న ఫిర్యాదుల నేపథ్యంలో, ఎముకల విభాగపు వైద్యుడి పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండకుండా, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న సదరు డాక్టరును తక్షణమే సరెండర్ చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందించాలని డాక్టర్లకు సూచించారు: ఆసుపత్రిలో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే సూపరింటెండెంట్, ఆర్ఎంఓ ల ద్వారా తనకు సమాచారం అందించిన వెంటనే నేను ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కారిస్తన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క డాక్టరుపై ఉందన్నారు. ప్రజారోగ్యం విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని అని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వెంట సూపరింటెండెంట్ రమేష్, ఆర్ఎంఓ రాధిక, వైద్యులు ఉన్నారు.

## వైభవంగా చౌడేశ్వరీదేవి జ్యోతి ఉత్సవాలు

### పూజలకు హాజరైన మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి



**మదనపల్లె, మార్చి 20 ప్రభాతవార్త :**
పట్టణంలోని నీరుగట్టువారిపల్లె చౌడేశ్వరీదేవి ఆలయంలో ఉగాది సందర్భంగా గత మూడు రోజులుగా జ్యోతి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం జరిగిన జ్యోతి ఉత్సవాల్లో రాష్ట్ర రవాణ, క్రీడాశాఖా మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రిని రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు మోడెం వెంకటరమణ, కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రికి తీర్థ ప్రసాదాలు అందజేసి గజమాల, శాలువలతో ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలోనే నీరుగట్టువారిపల్లెలో వెలిసియున్న శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఇక్కడ ప్రతిఏటా జ్యోతి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తారన్నారు. వేలాది మంది అమ్మవారిని దర్శించుకొని పూజలు చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సీడ్ మల్లికార్జుననాయుడు, దొరస్వామి నాయుడు, ఆలయ కమిటీ ఛైర్మెన్ పురాణం చంద్రశేఖర్, సెక్రటరీ రత్నమయ్య, పవన్‌కుమార్, నీలకంఠ, నాగరాజు, లక్ష్మీనారాయణ, ఆర్‌కె.మోహన్, బండి పవన్, ఉప్పురామచంద్ర, ఉప్పు శ్రీనివాసులు, దివాకర్, డాక్టర్ వెంకటేష్, నరసింహులు, ఆలయ కమిటీ సభ్యులు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### సమతా మమతల కలయిక

## దానధర్మాలకు ప్రతీక రంజాన్

### నేడు ఈద్-ఉల్-ఫితర్ పర్వదినం

**మదనపల్లె, మార్చి 20 ప్రభాతవార్త :**
సమత మమతల కలయిక దానధర్మాలకు ప్రతీకగా నిలిచే రంజాన్ పండుగను ముస్లింలకు శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోనున్నారు. ఇస్లాం కాలమానంలోని 8వ నెల అయిన షాబాన్ 30వ తేదీన రంజాన్ నెల వంకను దర్శించుకొని మరుసటి రోజు నుంచి విశ్వవ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులు 30రోజులు పాటు అత్యంత కఠోరా ఉపవాస దీక్షలను చేపడుతారు. ఇందులో భాగంగా ఉదయం వేకువజాము నుంచి సాయంత్రం సూర్యాస్తమయం వరకు ఎలాంటి ఆహార, పానీయాలను తీసుకోకుండా దీక్ష చేపడుతారు. సూర్యాస్తమయం తరువాత ఖర్జూరంతో ఉపవాసదీక్షను విరమిస్తారు. సాయం సంధ్యా వేళ ఉపవాస దీక్షను విరమించే సమయంలో సామూహికంగా పెట్టే ఇఫ్తార్‌లు సోదరభావం, ఐక్యతకు పెద్దపీట వేస్తాయి. ముస్లిం సోదరుల పరమ పవిత్రమైన దివ్యఖురాన్ అవతరించిన మాసం రంజాన్ కావడంతో ఈ మాసానికి ఇస్లాంలో అత్యంత ప్రాధాన్యత ఉంది. ఇస్లాం ముఖ్యంగా ఐదు సూత్రాలను ప్రబోధిస్తుంది మొదటిది కల్మా దేవుడు ఒక్కడే అని విశ్వసించడం, రెండవది రోజుకు ఐదుసార్లు నమాజ్ చేయడం, మూడవది రంజాన్ మాసంలో ముప్పైరోజులు పాటు ఉపవాసదీక్షలు పాటించడం, నాల్గవది రంజాన్ మాసంలో జకాత్ రూపంలో చేపట్టే దానధర్మాలు, ఐదవది ఆర్థికస్తోమత కలిగిన ప్రతి ఒక్కరూ జీవితకాలంలో ఒక్కసారైనా హజ్ చేయాలని ఇస్లాం సూచిస్తుంది. రంజాన్ మాసంలోని ముప్పైవ రోజున నెలవంక దర్శనం కావడంతో మరుసటి రోజు ఉదయం ఈద్ పండగను జరుపుకొంటారు.



## ఆర్‌ఓబి పనులు ఇప్పట్లో పూర్తయ్యేనా





**పీలేరు మార్చి 20 ప్రభాతవార్త:**
పీలేరు పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు గత మూడేళ్లుగా సాగుతున్నాయి. ఈ పనులను వచ్చే జూలై నాటికి పూర్తి చేసి రాకపోకలకు అనుమతులు ఇవ్వాల్సి ఉంది ఇది. ఇలా ఉంటే కోర్టు వ్యవహారాలు, పరిహారం తదితర అంశాలపై ఈ పనులు మూడేళ్లుగా సాగుతూనే ఉన్నాయి. ఇప్పటివరకు 70 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి మిగిలిన 30 శాతం పనులు వచ్చే నాలుగు నెలల్లో పూర్తి చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పట్లో ఈ పనులు పూర్తి చేసి రాకపోకలు సాగించే పరిస్థితి ఏమాత్రం కనిపించడం లేదు. గత మూడేళ్లుగా సాగుతున్న కారణంగా పీలేరు ప్రజలు దుమ్ముతో అల్లాడిపోతున్నారు. శ్వాస కోస వ్యాధులతో ఆసుపత్రి పాలు అవుతున్నారు. వాహన రాకపోకలు సజావుగా సాగలేక వాహనదారులు నానా ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ఈ పనులు ఎప్పటికీ పూర్తవుతాయో తేల్చలేని పరిస్థితి నెలకొని ఉంది. ఈ క్రమంలో పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పనులు గడువు లోపల పూర్తి చేయాలని ఆదేశించిన... ఏమాత్రం ఫలితం లేకపోతోంది. దీంతో పీలేరు ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు గురి కావాల్సి వస్తోంది .ఈ పరిస్థితి మరో రెండేళ్ల వరకు కొనసాగే పరిస్థితి లేకపోలేదని నిపుణులు అంచనా వేస్తున్నారు. అన్ని సమస్యలు తీరి ఆర్‌ఓవి పనులు సజావుగా సాగితే పనులు సత్వరమే పూర్తి చేయొచ్చని ప్రజలు అంటున్నారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారపాలకవర్గాలను వేడుకుంటున్నారు.

**పీలేరు అంటేనే వాహనదారులు, ప్రజలు హడలెత్తిపోయే పరిస్థితి.**
వర్షాలు పడితే రోడ్లన్నీ బురద గుంటలను తలపిస్తాయి. ఎండ కాస్తే దుమ్ముదూళితో విసెగెత్తిపోతున్నారు. రైళ్ల రాకపోకల సమయంలో పీలేరు. పట్టణం మదనపల్లె, చిత్తూరు మార్గాల్లో ఉన్న రైలు గేట్లు వద్ద గంటల తరబడి స్తంభించిన వాహనాలతో ట్రాఫిక్ సమస్య తలెత్తేది. ఈ ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేయకపోవడంతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. ఈ పనులు వచ్చే జూలై నాటికి పూర్తి చేసి రాకపోకలను క్రమబద్ధీకరించాల్సి ఉంది. మూడేళ్లలో 70!! పనులు పూర్తి కాగా మిగిలిన నాలుగు నెలల వ్యవధిలో 100 శాతం పనులు ఎలా పూర్తి చేస్తారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**..దుమ్ముదూళితో ప్రజల అవసరం;**
పీలేరు పట్టణం మదనపల్లె రోడ్డు అజంతా మిట్ట నుంచి పద్మావతినగర్ వంకు, చిత్తూరు రోడ్డు మోడల్ కాలనీ నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ఈ పనులు జరుగుతున్నాయి. పిల్లర్ల దశలో పనులు దాటడం లేదు. పాత పోస్టాఫీసు మార్గంలో పిల్లర్లపై దిమ్మెలు అమర్చుతున్నారు. ఈ క్రమంలో వాహనరాకపోకల సమంలో వచ్చే దుమ్ముదూళితో రోడ్డు పక్కన ఉన్న వ్యాపారులు, ప్రజలు విసుగెత్తిపోతున్నారు. విద్యార్థులు, వృద్ధులు అయితే తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. పాదచారులు నానా అవస్థలు పడుతున్నారు. ఎండలు కాసే సమయంలో దుమ్ము రాకుండా ట్రాక్టర్లో రోడ్డుపై నీళ్ల పట్టినా కొంత సమయానికి తిరిగి దుమ్ము ధూళితో ప్రజలు, వాహనదారులు అల్లాడిపోతున్నారు.

**ఆర్‌ఓబి పనులకు నిధులు ఇలా**
మదనపల్లి రోడ్డు లోని ఆర్‌ఓబికి రూ 66.65 కోట్లు చిత్తూరు రోడ్డులోని ఆర్‌ఓబికి రూ 68. 25 కోట్ల నిధులతో చేపట్టిన ఈ భారీ ప్రాజెక్టు 2026 జూలై నెల కు పూర్తిచేసి రాకపోకులకు అనుమతి ఇవ్వాల్సి ఉంది ఇప్పటికీ 30 శాతం పనులు అసంపూర్తిగా ఉన్నాయి ఉన్న మూడు నాలుగు నెలల్లో ఈ ప్రాజెక్టు పూర్తయి రాకపోకలు సాగించే పరిస్థితి ఏమాత్రం లేదు.

## జిఎస్‌టి బకాయిల వసూళ్ళకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

### ఆదాయాన్ని అందించే వాటితో సమన్వయంతో పనిచేయాలి

**మదనపల్లె, మార్చి 20 ప్రభాతవార్త :**
రాష్ట్ర ఖజానాకు రెవెన్యూ అందించే శాఖలు, రెవెన్యూ ఆదాయ లక్ష్యాలను అధిగమించాలని, జిఎస్‌టి బకాయిల వసూళ్ళకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మదనపల్లె కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లాలో రాష్ట్ర ఖజానా ఆదాయాన్ని అందించే ఎక్సైజ్, వాణిజ్యపన్నులు, రవాణశాఖ, మైనింగ్, రిజిస్ట్రేషన్, అటవీశాఖ, పంచాయితీరాజ్, మున్సిపల్ శాఖలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయితీ పరిధిలో వాణిజ్య కార్యకలాపాలు విస్తరిస్తున్న నేపథ్యంలో గృహ పన్నుల కంటే వాణిజ్య సంస్థల నుంచి సరైన పన్నులు వసూళ్ళు జరగడం అత్యంత అవసరమని సూచించారు. ఆధాయాన్ని అందించే శాఖలను రాష్ట్ర జిఎస్‌టి శాఖతో సమన్వయంతో పనిచేయాలన్నారు. ముఖ్యంగా మున్సిపాలిటి, పంచాయితీ పరిధిలో ఉన్న పెద్ద హోటళ్ళు, రెస్టారెంట్లు, ఇతర వాణిజ్యసంస్థలపై దృష్టి సారించి ట్యాక్స్‌లను వసూలు చేయాలన్నారు. పన్ను వసూళ్ళల్లో ఏదైనా లోపాలు ఉన్నట్లు గుర్తిస్తే వాటిని వెంటనే సరిచేసే చర్యలు చేపట్టాలన్నారు. అన్నిశాఖల నుంచి ప్రతి వారం బిల్లులు ప్రాసెసింగ్‌కు సంబంధించిన సమాచారం సేకరించి కమర్షియల్ ట్యాక్స్ అధికారులతో పంచుకోవాలని సంబంధిత శాఖల మధ్య సమన్వయం కుదిరించి సమాచారం మార్పిడిని బలోపేతం చేయాలన్నారు. జిల్లాలో పన్నుల వసూళ్ళలో పారదర్శకత, సమర్థతతను పెంపొందించడంతో పాటు ఆధాయ వృద్ధి సాధింపును లక్ష్యంగా చేసుకోవాలన్నారు. జిఎస్‌టి వసూళ్లపై పెండింగ్ బకాయిలు కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకొన్నారు. గత ఆర్థికసంవత్సరంతో పోల్చుకుంటూ రెవెన్యూ ఆదాయ శాఖలో వృద్ధి సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటి కలెక్టర్ కెఆర్ఆర్‌సి చంద్రశేఖర్‌రెడ్డి, ఎక్సైజ్, రవాణశాఖ, జిఎస్‌టి, డిటిఓ, ఇంజనీరింగ్, మైనింగ్, మున్సిపల్ కమీషనర్ ప్రమీల పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## పట్టణాభివృద్దే ప్రధాన ధ్యేయం : ఎమ్మెల్యే



జేసిబిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ప్రత్యేక అధికారి

**మదనపల్లె, మార్చి 20 ప్రభాతవార్త :**
పట్టణాభివృద్దే ప్రధాన ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని రామ్‌నగర్ పార్కునందు నూతన జేసిబిని ఎమ్మెల్యే, ప్రత్యేక అధికారి మధుసూదనరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో ప్రధానంగా ఉన్న బాహుదా, బుగ్గకాలువ, కురవంక కాలువలతో పాటు ఇతర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేసేందుకు మున్సిపాలిటికి కొత్తగా జేసిబిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ యంత్రంతో ప్రజా అవసరాల మేరకు కాలువల్లో పూడికతీత, ఇతర పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణంలో పారిశుద్ధ్యపనులు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రధానంగా ప్రజలకు మెరుగైన నీటిసరఫరాకు కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీల, టిడిపి నాయకులు డ్యాన్స్‌రెడ్డప్ప, జేసిబి వేణు, ఎరబల్లి వెంకటరమణారెడ్డి, రామ్మూర్తినాయుడు, నాగమణి, రవీంద్రనాయక్ పాల్గొన్నారు.

### వృద్ధుల సంక్షేమం

## కుటుంబ సభ్యుల బాధ్యత

**పీలేరు మార్చి 20 ప్రభాతవార్త:**
శారీరక శక్తి సహకరించని వృద్ధులు, వడదెబ్బ బారిన పడకుండా, కుటుంబ సభ్యుల సంపూర్ణ మద్దతు అవసరమని, తలుపుల ప్రధాన వైద్యాధికారులు శ్రీగిరీష అన్నారు. శుక్రవారం గూడరేవుపల్లి లో వృద్ధుల ఆరోగ్యాన్ని డాక్టర్ పర్యవేక్షించి వడదెబ్బనుండి వృద్ధుల రక్షణ అంశముపై సూచనలు ఇచ్చారు. వడదెబ్బకు లోనయ్యే వృద్ధులలో శరీర ఉష్ణోగ్రతలు నియంత్రణ లేకుండా పెరగడం వల్ల, శరీరం పొడిబారడం, కోపం, దప్పిక, కుదురుగా ఉండలేకపోవడం, వికారం, వాంతులు, ఆయాసం, మొదలగు సమస్యలు వుంటాయని, కొద్దిగా ఉప్పు కలిపిన మజ్జిగ, నిమ్మరసం, పండ్లరసాలు, ఓఆర్ యస్ ద్రావణం, నీరు, కొద్దీ మోతాదులో ఇవ్వాలని, మలివయస్కుల జీర్ణవ్యవస్థకు ద్రవాహారాలు శ్రేష్టంమని, మూత్రం పసుపు పచ్చగా ఉంటే ,ఒంట్లో నీరు శాతం తగ్గినట్లు భావించి, సహజ రక్షణ మార్గాలు నీడ, మితాహారం, అధిక ద్రవాహారాలు పాటిస్తూ జాగ్రత్తలు పాటించాలని డా:గిరీష కుటుంబ సభ్యులకు మెలకువలు తెలియజేశారు. కార్యక్రమంలో డిహెచ్ఇఓ కొండయ్య, ఏయన్ యం కృష్ణమ్మ, సి. హెచ్.ఓ లావణ్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు అందజేస్తున్న దృశ్యం

## కాలనీలలో దొంగలు హల్ చల్

### నిఘా పెంచాలని ప్రజలు కోరుతున్నారు

**పీలేరు మార్చి 20 ప్రభాతవార్త:**
వేసవి కాలం సమీపిస్తుండటంతో విద్యుత్ సమస్య పెరిగిపోవడం దొంగలకు కాలం కలిసి వచ్చినట్లుంది ముఖ్యంగా కాలనీలలో ఉన్న చిన్న చిన్న కుటుంబాలతోపాటు నివాసం చేస్తున్న అనేక వర్గాల వారే కాకుండా ఉద్యోగస్తులు వ్యాపారవేత్తలు ఉన్న కాలనీలో చిల్లర దొంగలు హల్చల్ చేస్తున్న సంఘటనలు జరుగుతున్నాయి ముఖ్యంగా పీలేరు నియోజకవర్గంలో వివిధ రకాల ఇందిరమ్మ కాలనీ జగనన్న కాలనీ తోపాటు ప్రభుత్వ కాలనీలు ఎన్నో ఉన్న ఏ ఏ వర్గాలకు చెందిన వారు ఆయా పేర్లతో కాలనీలో నివసిస్తున్నారు ఉదయం నుండి సాయంత్రం వరకు వివిధ రకాల బాధ్యతలతో ఉద్యోగస్తులు వ్యాపారవేత్తలు రైతులు పనిచేసే సాయంత్రం ఇల్లు చేరుకుని అలసటతో నిద్రిస్తున్న సమయంలో చిల్లర దొంగలు ఇదే అదునుగా భావించి హల్చల్ చేస్తూ చిన్నచిన్న వస్తువులను దొంగలించుకు వెళుతున్న సంఘటనలు జరుగుతూనే ఉన్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు గత నాలుగు రోజులుగా కలికిరి పట్టణంలో ఉన్న సుందరమ్మ కాలనీ జగనన్న కాలనీ ఇందిరా మల్ రెడ్డి కాలనీలలో చిల్లర దొంగతనాలు జరుగుతున్న విషయం పలువురు వార్తకు తెలియజేశారు గత మూడు రోజులుగా ఇందిరా మల్రెడ్డి కాలనీలో తాతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి తోపాటు పలువురు గేట్ ఆవరణంలో ఉంచిన సైకిల్లు బియ్యము వెండి పాత్రలతో పాటు అనేక రకాల చిల్లర పాత్రలను దొంగతనం జరిగినట్లు వారు తెలిపారు.

### పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు

## మర్యాదతో న్యాయం చేయాలి.

**తంబళ్లపల్లె మార్చి 20 ప్రభాతవార్త ః**
తమ సమస్యలను చెప్పుకోవడానికి పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు మర్యాదతో న్యాయం చేయాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సూచించారు. శుక్రవారం ఆయన తంబళ్లపల్లె పోలీస్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులను, లాకప్ రూమ్, స్టేషన్ పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసుల పురోగతిపై ఎస్సై టి అనిల్ కుమార్ తో సమీక్షించారు. గ్రామాలలో ఫ్యాక్షనిజం, రాజకీయ మతపరమైన సున్నితమైన అంశాలపై నిఘాపెంచాలన్నారు. నేరాల శాతం, రోడ్డు ప్రమాదాలు, జూదాలు, అసాంఘిక చర్యలపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. తీవ్రమైన కేసుల దర్యాప్తును వేగవంతం చేసి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి త్వరితగతిన చార్జిషీట్ వేయాలన్నారు. మహిళలు, పిల్లల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని చేసిన కొచ్చి ఫిర్యాదుదారులకు మర్యాదగా మాట్లాడి వారిలో భరోసా ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా ప్రజలు గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీలు చెప్పరాదని, సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ కు ఫిర్యాదు చేయాలని గ్రామాల్లో కొత్త వ్యక్తులు అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం స్టేషన్ సిబ్బందిని వారి యోగక్షేమాలు అడిగి స్టేషన్ పరిశుభ్రంగా ఉంచుకొని పచ్చదనం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తో పాటు చేసిన సిబ్బంది పాల్గొన్నారు.



# అకాల వర్షాలతో దెబ్బతిన్న అరటి పంట పరిశీలన






**కాశినాయన మార్చ్ 20 ప్రభాతవార్త:**
పోరుమామిళ్ల, కాశినాయన, కలసపాడు మండలాల్లో విస్తృతంగా పండ్ల తోటలు సాగు చేయబడుతున్నాయి. ముఖ్యంగా ఈ ప్రాంతాల్లో అరటి పంట ప్రధానంగా సాగు అవుతోంది. నిన్న రాత్రి కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా రైతులకు చేతికి వచ్చిన అరటి పంట తీవ్రంగా దెబ్బతిన్నది. ఈ నేపథ్యంలో కడప డిసిసి బ్యాంక్ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి కాశినాయన మండలం సావిశెట్టిపల్లె గ్రామాన్ని సందర్శించి దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించి. బాధిత రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అలాగే ఉద్యాన శాఖ మరియు వ్యవసాయ శాఖ అధికారులతో చర్చించి పంట నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇటుకలపాడు సహా సమీప గ్రామాల్లో కూడా పంట నష్టం జరిగినట్లు స్థానికులు తెలియజేయగా, ఆ విషయాన్ని ఉమ్మడి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ గమనించారు. ఈ మూడు మండలాల్లో సుమారు 3 వేల ఎకరాల్లో అరటి సాగు జరుగుతుందని, ఇది రైతుల ప్రధాన ఆదాయ వనరుగా ఉందని తెలిపారు. ఈ ప్రాంతంలో శీతల గిడ్డంగులు ఏర్పాటు చేస్తే రైతులకు మరింత ఉపయోగంగా ఉంటుందని దాని ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పంట నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదని, కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దేవినేని వెంకటసుబ్బారెడ్డి, మురుగు సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, గజ్జల గోపిరెడ్డి, బూసి రామ సుబ్బారెడ్డి, నాగిరెడ్డి, అంకాల రెడ్డి, శ్రీనివాసులు నందమూరి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సూర్య నారాయణ రెడ్డి, దుర్గారావు, విజయ భాస్కర్ రెడ్డి, బాలయ్య రామకృష్ణయ్య, రామకృష్ణయ్య, అడవి రాముడు కృష్ణ, కృష్ణ, వెంకటేష్, నాగ సుబ్బారెడ్డి, రాము, మంత్రి రెడ్డి బద్వేలు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నాయకులు డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్, చెరుకూరి రవికుమార్, అరవ శ్రీనివాసులురెడ్డి, చెంద్రాయుడు, చిన్న వెంకట సుబ్బయ్య, బాదిరెడ్డి వీరా రెడ్డి, తదితర తెలుగుదేశం పార్టీ సావిశెట్టి పల్లి, ఇటుకుల పాడు, ఆకుల నారాయణపల్లి గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 100శాతం పన్నులు వసూలు చేయాలి

**దువ్వూరు, మార్చి 20, ప్రభాతవార్త:**
మార్చి 31వ తేదీ లోగా మండలంలోని 23 గ్రామ పంచాయతీల్లో 100 శాతం ఇంటి పన్ను, కుళాయి పన్నులను వసూలు చేయాలని ఎంపీడీవో సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పన్ను వసూళ్లు, అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మండల కేంద్రమైన దువ్వూరులో ఇంటి పన్ను, కుళాయి పన్ను వసూలుకు ఆయన పర్యవేక్షణలో నిర్వహించారు. పలు వీధులు తిరుగుతూ పన్ను కట్టని వారికి అవగాహన కల్పిస్తూ పన్ను కట్టే విధంగా చేశారు. సుమారు 3 గంటల సేపు దువ్వూరులో తిరిగి పన్నులు వసూలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్చి 31వ తేదీ లోగా పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు 100శాతం పన్నులు వసూలు చేయాలని ఆదేశించారని ఆ మేరకు పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలన్నారు. మండలంలో పెద్ద గ్రామపంచాయతీ లైన చింతకుంట, గుడిపాడు, దువ్వూరు, కానగూడూరులో సెలవు రోజుల్లో కూడా సిబ్బందిని వినియోగించి పన్నులు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీల పన్నులు చెల్లించి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.



### ఘనంగా ముగిసిన

## ఆరాధన మహోత్సవాలు..



**బ్రహ్మంగారిమఠం మార్చి 20 ప్రభాతవార్త:**
శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ప్రియ శిష్యులు శ్రీ సిద్దయ్య స్వాముల వారి నాలుగవ కుమారుడు శ్రీ పెద్ద పీరయ్య స్వాముల వారి ఆరాధన మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో మహా ప్రసాదం వినియోగంతో ఘనంగా ముగిశాయని నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా సిద్దయ్య గారి మఠంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలను శనివారం జిల్లా పరిషత్ ఛైర్మెన్ ముత్యాల గోవింద రెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు కానాల మల్లికార్జున రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు చేన్నుపల్లి సుబ్బారెడ్డి, వైభవంగా ఈ పోటీలను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆధ్యాత్మిక చింతనతో పాటు గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయమని పేర్కొన్నారు. సిద్దయ్య స్వామి వారి వారసత్వాన్ని కొనసాగిస్తూ పెద్ద పేరయ్య స్వామి ఆరాధన వేడుకలను ప్రతి ఏటా గ్రామస్థులు, భక్తులు ఉత్సాహంగా నిర్వహించడం చూస్తుంటే ఆ ప్రాంత భక్తి స్ఫూర్తి చాటిచెబుతోందని కొనియాడారు. బండలాగుడు పోటీల్లో పాల్గొనేందుకు తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి రైతులు తమ బలమైన ఎడ్ల జతలతో తరలివచ్చారు. గెలుపొందిన ఎద్దులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పోటీలను తిలకించేందుకు వచ్చిన భక్తులతో సిద్దయ్య గారి మఠం పరిసరాలు కిక్కిరిసిపోయాయి.




### పన్ను వసూళ్లలో

## పురోగతి సాధించండి

**మున్సిపల్ సిబ్బందికి సూచించిన ప్రత్యేక అధికారి**




**బద్వేలు, మార్చి 20, ప్రభాతవార్త**
మున్సిపాలిటీలో పన్ను బకాయిలలో వెనుకబడిందని పన్నులు వసూలు చేసి మున్సిపాలిటీలో పురోగతి సాధించాలని మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ చంద్ర మోహన్ మున్సిపల్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం బద్వేల్ రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో పన్నుల వసూళ్ల మరియు అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పన్నుల వసూళ్ల పురోగతిని సమీక్షిస్తూ, పెండింగ్ బకాయిల వసూళ్లను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. మార్చి 30 లోపు పన్నులు చెల్లించిన వారికి వడ్డీలో 50 శాతం రాయితీ లభిస్తుందని, ఈ అవకాశాన్ని బకాయిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సిబ్బంది తమ పరిధిలో 100 శాతం పన్నులు వసూలు చేయాలని స్పష్టం చేస్తూ, లక్ష్యాలు సాధించని పక్షంలో తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మున్సిపాలిటీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, శానిటేషన్, డ్రైనేజ్ వ్యవస్థ, తాగునీటి సరఫరా, వీధి లైటింగ్ వంటి అంశాలపై కూడా సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి, డీఈఈ సుమన్ రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ గంగిరెడ్డి, మేనేజర్ హరినాథ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, అడ్మిన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి వ్యాఖ్యలపై బీటెక్ రవి విమర్శలు

**పులివెందులలో బహిరంగ చర్చకు సవాల్... నిజాలు బయటపెట్టాలని డిమాండ్**

**పులివెందుల, మార్చి 20, ప్రభాతవార్త :**
మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి ఎంపీ అవినాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హత్య జరిగిన ప్రదేశాన్ని మార్చడం, రక్తపు మరకలను శుభ్రం చేయించడం వంటి చర్యల వెనుక అవినాష్ రెడ్డి పాత్రపై అనేక అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. వివేకా మరణాన్ని గుండెపోటుగా చూపించే ప్రయత్నం దేశమంతా చూసిందని, దీనిపై ప్రజలకు పూర్తి అవగాహన ఉందని తెలిపారు. అయితే ఇప్పుడు అదే విషయాన్ని సునీతపై నెట్టివేయడం అసత్య ప్రచారమని ఆయన విమర్శించారు. రక్తపు మరకలను తొలగించిన వారిని కాపాడేందుకే అవినాష్ రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని బీటెక్ రవి ఆరోపించారు. గత ఎన్నికల్లో సునీత, సౌభాగ్యమ్మలు పోటీకి ఒప్పుకోకపోతే అవినాష్ రెడ్డి రాజకీయంగా ఎక్కడ ఉండేవారని ప్రశ్నించారు. ఎంపీ పదవి కూడా సునీత కారణంగానే వచ్చిందని వ్యాఖ్యానించారు. వివేకా హత్య కేసులో నిజానిజాలను ప్రజల ముందుకు తీసుకురావాలనే ఉద్దేశంతో పులివెందుల పూలంగళ్ల సర్కిల్ వద్ద బహిరంగ చర్చకు సిద్ధమా అని అవినాష్ రెడ్డికి బీటెక్ రవి సవాల్ విసిరారు. ఈ కేసులో పూర్తి సత్యాలు బయటకు రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.


మీడియా తో మాట్లాడుతున్న బిటెక్ రవి

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్..



**కడప కార్పొరేషన్ మార్చి 20 ప్రభాతవార్త:**
పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ప్రతి ఒక్కరిని ఆహ్వానించి అందరం ఒక్కటని, అందరం సోదర భావంతో మెలగాలనే ఆలోచనతోనే ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం మంచి పరిణామమని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వివిఎస్ అమీర్ బాబు అన్నారు. శుక్రవారం కడప నగరంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సి.ఎస్. నాసర్ అలీ మహిళా నాయకురాలు దేవి, కటారి స్వర్ణలత, జీవన్ ఫాల్, రవి, శివా, దస్తగిరి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఉద్యోగ నియామకాలతో యువగలం హామీల అమలు

**10600 ఉద్యోగాల భర్తీకై జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన కూటమి ప్రభుత్వం**




**ప్రొద్దుటూరు మార్చి 20 ప్రభాతవార్త**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇవ్వగలం పాదయాత్రలో మంత్రి లోకేష్ నిరుద్యోగులకు 25 లక్షల ఉద్యోగ నియామకాలు చేపడతామన్న హామీలను అమలు చేస్తూ ఇప్పటికే 6 లక్షల 28 వేల ఉద్యోగాల నియామకాలు చేపట్టి ఉగాది పర్వదిన సందర్భంగా 10600 ఉద్యోగుల భర్తీకై కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించిందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే జాబ్ కాలెండరు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ తెలిపిన విధంగా తొలుత డీఎస్సీ, కానిస్టేబుల్ వంటి పలు రకాల ఉద్యోగాలు భర్తీ చేశారని, ప్రస్తుతం 10,060 ఉద్యోగాలతో ఉగాది జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పిందని వివరించారు. ఇకపై ప్రతి సంవత్సరం ఉగాది రోజున కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తుందని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి కేవలం సచివాలయం, వాలంటీర్ ఉద్యోగాలతో సరిపెట్టిందని విమర్శించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ ఖాళీగా వున్న అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల భర్తీ కోసం కృతనిశ్చయంతో వున్నారని వివరించారు. పారిశ్రామికీకరణ సులభతరం చేస్తూ అటు ప్రవేట్ రంగంలోనూ ఉద్యోగాలు కల్పిస్తున్నారని తెలిపారు. ఇక విద్యార్థులు, నిరుద్యోగ యువత తమ సామర్థ్యాన్ని చూపి ఉద్యోగాలు పొందాలని సూచించారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ను కేవలం మాటలకే పరిమితం చేస్తే కూటమి ప్రభుత్వంలో దాన్ని ఆచరణలోకి తెచ్చారన్నారు. యువగళం పాదయాత్రలో లోకేష్ నిరుద్యోగ యువత సమస్యలు తెలుసుకుని జాబ్ క్యాలెండర్ ప్రకటించి ప్రతి సంవత్సరం యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని వివరించారు. గత 20 నెలల్లో వివిధ రకాల ఉద్యోగాలు దాదాపు 6,28,000 ఉద్యోగాలు భర్తీ చేశారని, ప్రస్తుతం 10,600 ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, శాఖా పరమైన ఖాళీల భర్తీకి విడుదల చేయనున్న నోటిఫికేషన్ తేదీలతో సహా అభ్యర్థుల ముందుకు వచ్చారని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘు రామిరెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి తలారి పుల్లయ్య, మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు, జంబాపురం రామాంజనేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో

## సాహితీ మూర్తులకు పురస్కారాలు.



**ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 20, ప్రభాతవార్త**
ప్రముఖసేవా సంస్థ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ సభాభవనంలో 19 వతేదీ గురువారం పాల్ హారీష్ పేరుమీదుగా ఉగాది పురస్కారాలు అందజేశారు. ఈ పురస్కారాలు ప్రముఖ సాహితీవేత్తలు ఎ.సి.దస్తగిరి ,కొమ్మిశెట్టి మోహన్, బి.సుబ్బరాయుడు, అలంకారం రమణరాజు, కోట దుర్గాభవాని అందుకున్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు గజ్జల వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ పురస్కార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర సాహిత్య అకాడెమీ పురస్కార గ్రహీత డి.కె.చదువులబాబు హాజరయ్యారు. డి.కె.చదువులబాబు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా రోటరీ క్లబ్ సేవలు అపూర్వమైనవని, ఈ రోజు సమాజాన్ని సంస్కరించే సాహితీ వేత్తలను సన్మానించడం అభినందనీయమని ప్రశంసించారు. సభాధ్యక్షులు గజ్జల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవలు కేవలం సామాజికపరంగానే కాకుండా సాహిత్య పరంగా కూడా అందించాలన్న సమున్నత ఆశయంతో జనబాహుళ్యానికి సాహితీ మూర్తుల యొక్క సేవలను అందించాలన్న ఆకాంక్షతో రోటరీ క్లబ్ వ్యవస్థాపకుడైన పాల్ హారీష్ పేరు మీద తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం రోజున ఉగాది సాహిత్య పురస్కారాన్ని అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం, సాహితీ మూర్తులను సగౌరవంగా సత్కరించే భాగ్యం కలిగినందుకు సంతోషంగా ఉందన్నారు.

### జీవితఖైదు విధించే

## అధికారం హైకోర్టు, సుప్రీం కోర్టులదే

**(కర్ణాటక హైకోర్టు తీర్పు)**

**బద్వేలు లీగల్, మార్చి 20 ప్రభాతవార్త:**
ఓ హత్య కేసులో నిందితుడికి సెషన్స్ కోర్టు విధించిన " మరణించే వరకు జీవిత ఖైదు" శిక్షను సాధారణ జీవిత ఖైదు శిక్షగా మారుస్తూ కర్ణాటక హైకోర్టు ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. ఈ సందర్భంగా ధర్మాసనం శిక్షలో మినహాయింపు లేకుండా నేరుగా జీవిత ఖైదు విధించే అధికారం కేవలం హైకోర్టు, సుప్రీం కోర్టులకు మాత్రమే ఉంటుందని తన తీర్పులో స్పష్టం చేసింది. వివరాల్లోకి వెళితే కర్ణాటక రాష్ట్రం శివమొగ్గ జిల్లా, హొసనగర తాలూక, హొసమనె గ్రామానికి చెందిన రుద్రేష్ వురఫ్ రుద్రయ్య (వ.సు.28 సం॥) ఒక మఠంలో పని చేస్తూ మఠానికి వచ్చే ఓ భక్తుడు ఆహారం వితరణకు సంబంధించి రుద్రేష్ అలియాస్ రుద్రయ్యతో పలుమార్లు గొడవ పడ్డాడు. ఈ విషయమై ఆ భక్తుడిపై ఉన్న కోపంతో ఆ భక్తుడి యొక్క మూడున్నర సంవత్సరములు కుమారుడిని 2017 సంవత్సరం ఏప్రిల్ 10వ తేదీన రుద్రేష్ వురఫ్ రుద్రయ్య అపహరించి హత్య చేశాడు. ఈ కేసులో శివమొగ్గ 5వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయస్థానం నిందితుడికి మరణించే వరకు జీవిత ఖైదును విధించింది. దీనిని రుద్రేష్ అలియాస్ రుద్రయ్య కర్ణాటక హైకోర్టులో అప్పీలు చేయగా విచారించిన ధర్మాసనం శిక్షలో మినహాయింపు లేకుండా నేరుగా జీవితఖైదు విధించే అధికారం కేవలం హైకోర్టు, సుప్రీం కోర్టుకు మాత్రమే ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేస్తూ సెషన్స్ కోర్టు విధించిన మరణించే వరకు జీవిత ఖైదును కొట్టివేస్తూ సాధారణ జీవిత ఖైదుగా మారుస్తూ జస్టిస్ హెచ్‌పి సందేష్ మరియు జస్టిస్ వెంకటేష్ నాయక్ లతో కూడిన హైకోర్టు ధర్మాసనం తే.23-01-2026 దిన ఈ తీర్పును వెలువరించింది. (శీర్షిక: రుద్రేష్ వురఫ్ రుద్రయ్య ఎదిరి కర్ణాటక ప్రభుత్వం క్రిమినల్ అప్పీలు నెం.69/2018 రు కర్ణాటక హైకోర్టు, (ఛాలెంజింగ్ జడ్జిమెంటు ఎస్‌సి నెం.10018/2017 రు 5వ అడిషనల్ డిస్ట్రిక్టు సెషెన్స్ కోర్టు, శివమొగ్గ అండర్ సెక్షన్ 364 అండ్ 302 ఐపిసి))




### తక్కువ ఖర్చుతో

## ఆరోగ్యాకరమైన స్థిరమైన వ్యవసాయం

**సుండుపల్లె, మార్చి 20,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని రైతు ఎం. రామ్మోహన్ వ్యవసాయ పొలంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో భాగంగా వర్షాకాలానికి ముందు ఎండ విత్తనం (ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్) కార్యక్రమాన్ని నిర్వహించామని ఎన్ఎఫ్ఎ రమణ నాయక్ మరియు ఏం టి రామాంజనేయులు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 4 ఎకరాల విస్తీర్ణంలో ఎకరాకు 25 కిలోల నవధాన్య జతులతో విత్తనాలు వేయడం జరిగిందని, ముందుగా విత్తనాలను గోమయం, గోమూత్రం, ఎర్రమట్టి మరియు ఇతర సహజ పదార్థాలతో కలిపి విత్తన గుళికలు (సీడ్ పెల్లెటైజేషన్) రూపంలో తయారు చేసి అనంతరం పొలంలో సమానంగా చల్లడం జరిగిందన్నారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే విత్తనాలు వేయడం వల్ల మొదటి వర్షం పడగానే విత్తనాలు వేగంగా మొలకెత్తి పంటలు ముందుగానే స్థిరపడతాయని తెలిపారు. వ్యవసాయ ఖర్చులు తగ్గి రైతులకు ఆర్థిక లాభాలు పెరుగుతాయని వివరించారు. వర్షాభావ పరిస్థితుల్లో ఈ పద్ధతి పంటలకు రక్షణగా నిలుస్తుందని తెలియజేశారు. అలాగే ఈ విధానం వల్ల నేలలో సూక్ష్మజీవుల క్రియాశీలత పెరిగి నేల సారవంతత మెరుగుపడుతుందని, రసాయన ఎరువులు మరియు పురుగుమందుల అవసరం గణనీయంగా తగ్గుతుందని రైతులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరించడం ద్వారా తక్కువ ఖర్చుతో ఆరోగ్యకరమైన మరియు స్థిరమైన వ్యవసాయాన్ని సాధించవచ్చని అధికారులు తెలిపారు. రైతులు పాల్గొన్నారు.



## గ్యాస్ కొరత చూపించి అధిక రేట్లకు విక్రయిస్తే కఠిన చర్యలు





**ముద్దనూరు, మార్చి 20 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ప్రజలకు గ్యాస్ కొరత చూపించి అధిక రేట్లకు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని శుక్రవారం నాడు మండల తహసిల్దార్ ఎండి అలీ ఖాన్ పేర్కొన్నారు. స్థానిక పట్టణంలోని ఇండియన్ గ్యాస్ గోడౌన్ కేంద్రాలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ప్రజలకు గ్యాస్ కొరత లేకుండా తగినంత స్టాకు ఎప్పటికప్పుడు నిల్వ ఉంచుకోవాలని ఏజెన్సీలకు తెలియజేశారు. ఎవరైనా అక్రమార్కులు అక్రమార్గంలో అధిక రేట్లకు విక్రయిస్తే వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిటి వరద కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.




